విచ్చలవిడి దోపిడీ...

- సామాన్యులను దండుకుంటున్న ప్రయివేటు పాఠశాలలు
- నిద్రావస్థలో విద్యా శాఖ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

దోపిడీకి కాదేదీ అనర్హం అన్నట్లుగా ప్రయివేటు పాఠశాలలు ఫీజుల పేరుతో సామాన్యులను దోచుకుంటున్నాయి. రూ.వేల నుంచి రూ.లక్షల వరకూ ఫీజులు వసూలు చేస్తూ దండుకుంటున్నారు. వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి...

జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 738 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 1.80 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పోటీపడి మరి ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను లూటీ చేస్తున్నాయి. ప్రభుత్వం నుండి అనుమతులు రాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ఇప్పటికే కోట్లలో ధనార్జన చేస్తున్నాయి. నర్సరీకే ఒక్కో విద్యార్థి నుంచి రూ.15 వేల నుండి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. హైస్కూల్ విద్యార్థికి రూ.30 వేల నుండి రూ.50 వేల వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కర్నూలు నగరంలోన ఓ ప్రయివేటు పాఠశాలలో డే స్కాలర్‌కు రూ.లక్ష, రెసిడెన్షియల్‌కు రూ.2లక్షల ఫీజు ఉంది. దాంతో పాటు ఇప్పటికే పుస్తకాల పేరుతో రూ.కోట్ల మేర వ్యాపారం చేశాయి. పాఠ్యపుస్తకాలు ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అమ్మకూడదని నిబంధనలు ఉన్నా వాటిని తుంగలో తొక్కుతున్నాయి. నర్సరీ, యూకేజీ, ఎల్‌కెజికి రూ.3 వేల నుండి రూ.5 వేల వరకు, 6, 7, 8, 9, 10వ తరగతులకు రూ. 7 వేల నుండి రూ.9 వరకు, అలాగే యూనిఫామ్, టై, బెల్ట్, షూ పేరుతో మరో రూ.4 వేలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఫీజులు కాకుండానే బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్, షూ కొరకు 10 వేల నుండి 15 వేల వరకు ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఇంత దోపిడీ జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలియాడుతున్నారన్న విమర్శలు తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతున్నాయి. విద్యాసంస్థల వైపు కన్నెత్తి చూడటానికే సాహసించడం లేదంటే ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖను ఎంత ప్రభావితం చేస్తున్నాయో అర్థమవుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై ఆదాయ పన్నుల శాఖ ఎందుకు దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

డిఇఒపై చర్యలు తీసుకోవాలి

ప్రయివేటు పాఠశాలల విషయంలో జిల్లా విద్యాధికారి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రుజువులు చూపించినా ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోకుకుండా జాప్యం చేస్తున్నారు. ప్రయివేటు పాఠశాలలో కుమ్మక్కైన డిఇఒపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపైనా చర్యలు తీసుకోవాలి.

- ఎస్.అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేయాలి

ప్రయివేటు పాఠశాలల్లో నిబంధనలు ప్రకారమే ఫీజులు వసూలు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా అత్యధికంగా ఫీజులను వసూలు చేస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం. అధిక ఫీజులు వసూలు చేసినట్లు తమ దృష్టికి తీసుకువస్తే విచారణ జరిపి చర్యలు చేపడతాం.

- వెంకట రంగారెడ్డి, జిల్లా విద్యాధికారి.

ఇపిఎఫ్ పెన్షనర్లకు రూ.9 వేలు ఇవ్వాలి

ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఇపిఎఫ్ పెన్షనర్లకు నెలకు రూ.వెయ్యి రూపాయల నుండి కనీస పెన్షన్ రూ.9000 పెంచి ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కర్నూలు ఎస్‌పి క్యాంప్ కార్యాలయంలో పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. హయ్యర్ పెన్షన్ కోసం ఆప్షన్ అమలు చేయాలని, సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని, ఇపిఎఫ్ పెన్షనర్లకు వైద్య సదుపాయం అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి బి.మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సుధాకరప్ప మాట్లాడుతూ కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని ఇప్పటికే పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు ఇచ్చామని చెప్పారు.గతంలో వామపక్ష పార్టీల పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో చర్చించినా ఇంతవరకు నరేంద్ర మోడీ పెన్షన్ పెంచడానికి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం ఇచ్చే రూ.1000 పెన్షన్‌తో ఏవిధంగా కుటుంబాలను పోషించుకుంటారని వారు ప్రశ్నించారు. రూ.వేలకోట్లు ఇపిఎఫ్ ద్వారా జమ చేసినా డబ్బులు ఉన్న పెన్షన్ మాత్రం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ఆలోచించి కనీస పెన్షన్ నెలకు రూ.9000 ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సాయిబాబా, చెన్నకేశవులు, కె.యాగంటయ్య, నరసింహులు, సూర్యనారాయణ, చంద్రప్ప, సుధాకర్, రామచంద్రుడు, సుభాను షేక్షావలి, గ్లాస్ ఫ్యాక్టరీ పేపర్ మిల్లు రైస్ మిల్ కార్మికులు పాల్గొన్నారు.

పోస్టు కార్డు ఉద్యమం నిర్వహిస్తున్న నాయకులు

తుగ్గలి సర్పంచికి సిపిఐ సన్మానం

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి గ్రామపంచాయతీలో ఎద్దుల బండితో పారిశుద్ధ్య పనులు చేసిన సర్పంచి రామాంజనేయులును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య బుధవారం సన్మానించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో తుగ్గలి సర్పంచి ఎద్దుల బండి ద్వారా చెత్తాచెదారాన్ని కుటుంబ సభ్యులతో తరలించడం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. గ్రామ పంచాయితీకి నిధులు లేకపోవడంతో సర్పంచి స్వయాన వారి కుటుంబ సభ్యులతో చెత్తాచెదరాన్ని ఎత్తివేయడం విచారకరమన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో సర్పంచుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. సర్పంచులుగా గౌరవ ప్రద హోదాలో ఉండాల్సిన సర్పంచులు పారిశుధ్య కార్మికులై పనిచేయడం అత్యంత దారుణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ నిధులను దారి మళ్లించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు నబిరసూల్,రాజా సాహెబ్, ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుల కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాంజనేయులును సన్మానిస్తున్న రామకృష్ణ

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో

సామూహిక వివాహాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని జిబి ఫంక్షన్ హాలులో పేద ముస్లిం యువతీ, యువకుల సామూహిక వివాహాలు ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక వివాహాలకు ముఖ్య అతిథులుగా అవాజ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్ ,నగర అధ్యక్షులు, పి.ఇక్బాల్ హుస్సేన్ ,నగర కార్యదర్శి ,మొహమ్మద్ షరీఫ్, మాజీ హజ్‌కమిటీ సభ్యులు మహమ్మద్‌పాషా, జిబిదర్గా పీఠాధిపతి సయ్యద్ అత్తర్‌పాషా ఖాద్రి మాట్లాడారు. గత 18 సంవత్సరాలుగా ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పెళ్లికొడుకులు ముందుకు రావడం లేదని, అమ్మాయిలకు వివాహాలకు అబ్బాయి తరపున కూడా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వివాహ జంటలకు ఒక్కొక్కరికి రూ.50 వేల విలువైన వస్తు సామాగ్రిని అందజేశామన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి సామూహిక వివాహాలు గతంలో కంటే ఘనంగా నిర్వహించడానికి ముందుంటామనిపేర్కొన్నారు. ముస్లిం యువతి యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పేద ముస్లిం యువతీ, యువకుల వివాహాలకు దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, అలాగే ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.దుల్హన్ పథకంలో లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి వైసిపి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ నిబంధనలు పెట్టి మైనార్టీలకు అందకుండా దగా చేస్తుందని విమర్శించారు. దుల్హన్ పథకంలో పదో తరగతి అర్హతను తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉండే ముస్లిం యువతి యువకుల మైనార్టీల అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం చేసేదైతే స్కీంలో పదో తరగతి అర్హతను తొలగించాలన్నారు. నేరుగా ఉపాధి కల్పన కోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని కోరారు. వివాహాలు చేసుకున్న వారికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహాలకు నాయబ్ గా సయ్యద్ సలీం పాషా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నగర నాయకులు షేక్ అబ్దుల్ నయీమ్, అబ్దుల్ దేశాయ్ , షేక్ చోటుభాయ్, నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు.

సామూహిక వివాహాలు నిర్వహిస్తున్న నాయకులు

దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయండి

- కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

స్పృహ లేని అధికారులు, నిజాయితీ లేని పాలకుల కారణంగా నేటికీ జిల్లాలో కుల వివక్షత, అంటరానితనం కొనసాగుతుందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు బుధవారం ఒక ప్రకటనలోఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో ఏరువాక పున్నమి సందర్భంగా గ్రామస్తుల అందరితోపాటు తాము పారు వేటలో పాల్గొంటామన్న దళితులను, మీరు మాతో సమానంగా పాల్గొంటారా అని దాడి చేశారని, అడ్డుకున్న పోలీసులను పరిగెత్తించి కొట్టినా నామ మాత్రపు కేసు పెట్టి అరెస్ట్ చేయకుండా వదిలేశారన్నారు. గ్రామంలో 144 నిబంధనలు ఉన్నా దళిత కాలనీని కత్తులు, బరిసెలు, కర్రలు, ఇనుప రాడ్లతో చుట్టు ముట్టారన్నారు. అయినా జిల్లా స్థాయి అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. వివక్షను అంతం చేయాలన్న స్పృహ లేని అధికారులు కారణంగా, ఓట్లు తప్పా ప్రజలందరి సౌభాగ్యం పట్టని పాలకుల కారణంగానే వివక్ష, దాడులు కొనసాగుతున్నాయన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయక పోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు.

సుందర నగరంగా 'కందనవోలు

- రూ.40 లక్షలతో సుందరీకరణ పనులకు శ్రీకారం
- మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కందనవోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ బివై. రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ ఎ.భార్గవ్ తేజ అన్నారు. బుధవారం 27వ, 29వ వార్డుల పరిధిలోని గుత్తి పెట్రోల్ కూడలిలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రపంచ గ్లోబ్‌ను ప్రారంభించారు. రూ.30 లక్షలతో జాతీయ రహదారి ఫ్లైఓవర్ కింద వెండర్, పార్కింగ్ జోన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో కూడళ్లు, డివైడర్లను తక్కువ ఖర్చులోనే సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బెస్ట్ సిటీగా కర్నూలును రూపుదిద్దాలన్నదే తమ ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకే నగరంలో అన్నీ వార్డుల్లో రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, పార్కులు, విద్యుత్ దీపాలతో పాటు సుందరీకరణ పనులనూ కూడా చురుగ్గా చేపడుతున్నామని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న అవకాశాలను వినియోగించుకొని మరింత అభివృద్ధి పనులు చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నగరంలో ప్రగతి పరుగులు పెడుతుందని, కర్నూలు నగరం సరికొత్త అందాలు అద్దుకుంటుదన్నారు. విశాలమైన రోడ్లలో పచ్చని చెట్లతో కూడిన డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ లతో నగరం మెరిసి పోతుందన్నారు. వైఎస్. జగన్ సర్కారు ప్రోత్సాహంతో నాలుగేళ్లలో అద్భుతమైన ప్రగతిని నగరం సాధించిందన్నారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కొనియాడారు. కమిషనర్ భార్గవ్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రముఖ నగరాలకే పరిమితమైన అనేక అధునాతన వసతులు నగర వాసులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ సభ్యులు వైజ అరుణ, సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, పల్లె శారద, నారయణ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, లక్ష్మిరెడ్డి, విక్రమసింహా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి, ఎస్‌ఇ డి.వేణుగోపాల్, ఎంఇ పివి. శేషసాయి, డిఇఇ రాజశేఖర్, రాధాకృష్ణ, ఎఇ కృష్ణలత, హార్టికల్చర్ ఏడి సుజాత, నాయకులు అక్కిమి హనుమంత్ రెడ్డి, తిరుపాలు, సాయి, రమణ రెడ్డి, ఎస్‌కె. యూనుస్ పాల్గొన్నారు.

ప్రపంచ గ్లోబ్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

మీడియాతో మాట్లాడుతున్న అయ్యన్న పాత్రుడు

వైసిపి అక్రమాలపై లోకాయుక్తకు టిడిపి ఫిర్యాదు

ఆధారాలను అందచేసిన టిడిపి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

అనకాపల్లిలోని రిజర్వు ఫారెస్ట్‌లో ఏప్రిల్ 12న మొత్తం రాత్రంతా వైసిపి నాయకులు ట్రాక్టర్లు , ప్రొక్లెయినర్లు పెట్టి విలువైన రంగు రాళ్లను తవ్వేసి దోచేసుకున్నారని టిడిపి నేత మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కర్నూలు లోకాయుక్తలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పై ఫారెస్ట్ అధికారులకు పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేసినా కూడా ఎటువంటి ఉపయోగం లేనందుకు కర్నూలు లోని లోకాయుక్తలో పూర్తి ఆధారాలని జడ్జికి అందించారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్ ,ఐటిడిపి జిల్లా అధ్యక్షులు తిలక్, గట్టు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ భట్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అర్హులకు సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 33 వ వార్డులో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక వార్డు కార్పొరేటర్ చిన్న నరసింహులు, నాయకులు రంగప్ప సచివాలయ సిబ్బంది సంబందించిన అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజ సమస్యలను పరిష్కరించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని మూడవ వార్డు బండిమెట్టం ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ షహనాజ్ పర్వీన్ వైసిపి వార్డు ఇన్చార్జి ఖాదర్ బాష స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వార్డు నాయకులు కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ ఫలాల లబ్ధిని గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాల అమలును తమ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రారాజుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

విత్తనాలను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపిపి

వేరుశనగ సబ్సిడీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి- తుగ్గలి

తుగ్గలి మండలం ఎద్దుల దొడ్డిలో రైతులకు సబ్సిడీ పై వేరుశనగ విత్తనాలను వైస్ ఎంపిపి మల్లికార్జున రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు సకాలంలో సబ్సిడీ విత్త నాలను అందజేశా రన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేం దుకు అన్ని గ్రామాలలో దశలవారగా రైతులకు విత్తనాలను వ్యవసాయ అధికారులు అందిస్తున్నారని, ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఖరీఫ్ సమీపిస్తున్న సమయంలో రైతులకు వేరుశనగ విత్తనాలు అందించడం హర్షించదగిన విషయం అన్నారు. మండల వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని 1వ వార్డులో ఆయన వార్డు పర్యటన చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. టిజి.బరత్ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఎలా అభివద్ధి చేస్తుందో ప్రజలందరికీ వివరించారు. కర్నూల్ లో ప్రజలు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించకపోతే అవి పెద్ద సమస్యలుగా మారిపోతున్నాయన్నారు. ఈ సందర్భంగా టిడిపి మొదటి విడత మేనిఫెస్టోను టిజి భరత్ స్థానికులకు వివరించారు. వార్డు పర్యటనకు వచ్చిన టిజి. భరత్‌తో ప్రజలు సమస్యలు చెప్పుకున్నారు. పింఛన్లు లేవని, పారిశుధ్య పనులు చేపట్టడం లేదని తెలిపారు. తాను గెలిచిన వెంటనే ప్రజల సమస్యలు తీర్చడమే మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటానని భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మారుతి శర్మ, గున్నా మార్క్, ప్రభాకర్, నవీన్, భరత్, లక్ష్మీనారాయణ, హమీద్, రమేష్, కిరణ్, రాజు, హరినాథ్ రెడ్డి, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

టిజిభరత్‌కు సమస్యలు వివరిస్తున్న ఒకటవ వార్డు ప్రజలు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి నాగభూషణం

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ ఉత్తర్వుల మేరకు బి.తాండ్రపాడు, శ్రీలక్ష్మీ స్కూల్‌లో ప్రైవేట్ స్కూల్ బస్సుల వ్యాన్ డ్రైవర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్‌కు కర్నూలు జిల్లా డిటిసి శ్రీధర్, ఆర్‌టిఒ రమేష్, డిప్యూటీ డిఒ ట్రాఫిక్ డిఎస్‌పి నాగభూషణం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ పిల్లలను స్కూలుకు తీసుకొని వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. డ్రైవర్లు సాంకేతికంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

ప్రతి రోజు క్షేత్రస్థాయిలో ఉండాలి : ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోనీ అన్నీ సచివాలయాల్లో ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి శ్యామల సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోనీ అధికారులతో, సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా శ్రద్ధ చూపాలని, సిబ్బంది బాధ్యతగా పని చేయాలనీ కోరారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు.

కర్నూలు ఎమ్మెల్యే ప్రజా దర్బార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ బుధవారం కర్నూలు నగరంలోని రాయల్ ఫంక్షన్ హాలు, వైసిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను ఫోన్లో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- హౌసింగ్ అధికారులపై మండిపడ్డ ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి - చిప్పగిరి

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న వేణుగోపాల్

జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయడంలో అలసత్వం వహిస్తున్నారని హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులపై మండల ప్రత్యేకాధికారి, సర్వశిక్ష అభియాన్ పిఒ డాక్టర్ వేణుగోపాల్ మండిపడ్డారు. బుధవారం మండల కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సివి.కొండయ్య ఆధ్వర్యంలో జగనన్న కాలనీల ప్రోగ్రెస్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో చిప్పగిరి మండలం చాలా వెనుకబడి ఉందని కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చకపోతే నోటీసులు అందజేస్తామని హెచ్చరించారు. వారానికోసారి వస్తున్నాడు, పోతున్నాడని అనుకోవద్దని, తనకు కావాల్సింది లక్ష్యం చేరుకునేలా ఇంటి నిర్మాణాల ప్రోగ్రెస్ ఉండాలని తెలిపారు. ఇఒఆర్‌డి సంజన, పంచాయతీరాజ్ ఎఇ సోలా రెడ్డి, ఎంఇఒ మస్తాన్ రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామనీల, ఎపిఒ మాధవ శంకర్ పాల్గొన్నారు.

పీస్ కమిటీ ఏర్పాటుతో శాంతిభద్రతలు

- డీఎస్పీ సీతారామయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పీస్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య తెలిపారు. బుధవారం రచ్చుమర్రి గ్రామానికి సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కిరణ్ బాబుతో పాటు పోలీసు సిబ్బందితో చేరుకున్న ఆయన వాల్మీకులతోనూ, దళితులతోనూ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. సోమవారం రచ్చుమర్రి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండగ సందర్భంగా నిర్వహించిన పరుగు పందెంలో దళితులను బహిష్కరించడంపై దళితులైన శాంతిరాజు, ఏసేపు ప్రశ్నించినందుకు బోయ కులస్తులు దాడి చేసిన విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రకారం సమానంగా జీవించే హక్కు అన్ని కులాలు, వర్గాలకు ఉందని, కుల వివక్ష చూపుతే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం గ్రామంలోని వాల్మీకులను, దళితులను కలిపి పీస్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో 12 మంది వాల్మీకులతో దళితులు అంగీకరించారని మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

- స్త్రీశక్తి భవనం పూర్తికి అదనపు నిధులు - సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఆదోని డెవలప్‌మెంట్ అథారిటీ కింద గోనెగండ్ల మండలంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన గోనెగండ్లలో పర్యటించారు. మండల అధికారులతో కలిసి ఎన్నో సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి చేసుకుని కొంత అసంపూర్తిగా మిగిలిపోయిన స్త్రీ శక్తి భవనాన్ని ఆయన పరిశీలించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి భవనాన్ని ఇచ్చేందుకు అవసరమైన రూ.6 లక్షల నిధులను మంజూరు చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసుకోనున్న మహిళా మార్ట్‌కు అవసరమైన భవనం కోసం వ్యవసాయ సహకార సంఘం గోడౌన్‌ను పరిశీలించారు. గోడౌన్‌కు కొన్ని మరమ్మతులు చేసుకుని మహిళా మార్ట్‌ను ప్రారంభించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామైక్య సంఘాల మహిళలతో మాట్లాడే పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేందుకు ఎలాంటి కార్యక్రమాలను చేపట్టాలి, ఏ రకమైన యూనిట్లను ఏర్పాటు చేయాలనే అంశాలపై చర్చించి విచారించారు. తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ నాగేష్,

గ్రామైక్య సంఘం మహిళలతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

పడకేసిన అపరిశుభ్రత..!

- రోగాల బారిన పడుతున్న ప్రజలు

- నివారణ చర్యలు ఎక్కడ..?

ప్రజాశక్తి - హొళగుంద

మండలంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత పడకేసింది. ఈగలు సంచరించడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎక్కడ కూర్చున్నా, నిల్చున్నా దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు పందులు సంచరించడం వల్ల, ఆరుబయట బహిర్భూమికి వెళ్లడం వల్ల పరిశుభ్రత లోపించింది. గతంలో కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించినా అవి ఇప్పటివరకు వాడకంలో రాలేదు. అందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు విమర్శిస్తున్నారు. మురుగుదొడ్లను వినియోగించుకునేలా అవగాహన కల్పించాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పంచాయతీల్లో నిధులు లేవన్న సాకుతో పంచాయతీ కార్యదర్శులు వచ్చామా, వెళ్లామా అన్న చందంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. మేజర్ పంచాయతీల్లో ప్రజలు కట్టిన పన్నులు దుర్వినియోగం అవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గతనెల రోజులుగా ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోనూ దోమలు వృద్ధి చెంది ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి. ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా బాత్‌రూములో, టాయిలెట్లలో కూడా దోమలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల అసౌకర్యాలకు గురవుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. తినుబండారాలపై వాలి ఆహారాన్ని సైతం కలుషితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. డెంగీ, మలేరియా తదితర రోగాల బారిన పడి కూలి డబ్బులు సైతం ప్రయివేట్ హాస్పిటల్‌లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండలంలో ఏ గ్రామంలోనూ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. బహిరంగ ప్రదేశాల్లో, కుంటల్లో కలుషితమైన నీరు ఉండడం వల్ల దోమలు మరింత వృద్ధి చెంది ఇబ్బందులకు

పేరుకుపోయిన చెత్తాచెదారం

గురి చేస్తున్నాయి. దోమల నివారణకు మేజర్ పంచాయతీ, ఆయా పంచాయతీ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాల్సి ఉంది. తూతూమంత్రంగా నివారణ చర్యలు చేపడుతుండడంతో దోమలు మరింత వృద్ధి చెందుతున్నాయి. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లపై మురుగునీరు నిలవడం, ప్రతి వీధిలో చెత్తాచెదారం ఉండడం వల్ల అపరిశుభ్రత తాండవిస్తోంది. మేజర్ పంచాయతీలో పందులు ఎక్కడ పడితే అక్కడ సంచరిస్తున్నాయి. పందుల పెంపకందారులు ఊరు చివరలో, జనసంచారం లేని చోట పెంచుకోవాలి, లేదంటే పందులను ఊరి నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ అమలు కావడం లేదు. జిల్లా అధికారులు స్పందించి పందులు గ్రామాల్లో సంచారించకుండా తగిన చర్యలు తీసుకుని, దోమల నివారణ చర్యలు చేపట్టేందుకు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు.

పంటలను పరిశీలిస్తున్న నాయకులు

పంటలనూ వదలని ఎండతీవ్రత

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - పెద్దకడుబూరు

మనుషులనే కాదు.. పంటలను కూడా వదలని (వడ దెబ్బ) ఎండ తీవ్రత అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి తెలిపారు. బుధవారం మండలంలోని కల్లుకుంట గ్రామంలో ఎండ తీవ్రత (వడదెబ్బ) వల్ల దెబ్బతిన్న హాసన్ మోదిన్ అనే రైతు పొలంలోని పంటలను సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్నతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత నెల రోజుల క్రితం మొదటి సాగుబడి కింద పత్తి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎండ తీవ్రత వల్ల పసుపు పచ్చ తెగుళ్లు వచ్చి చెట్టు కుంగిపోయే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఎదుగుదల లేక పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. గత్యంతరం లేక రైతు ఆ పొలాన్ని పశువులకు వదిలేసే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఎకరాకు దాదాపు రూ.30 వేలు ఖర్చు పెట్టారని తెలిపారు. ఇలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

'ఆటో కార్మికులకు పట్టాలివ్వాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఆటో నగర్‌లో పట్టాల కోసం డబ్బులు చెల్లించిన ఆటో కార్మికులతో పాటు కొత్త వారికి కూడా వెంటనే పట్టాలిచ్చి ఆదుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్త బస్టాండ్ స్టాండ్ ఆటో కార్మికులకు యూనియన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా ఆటో కార్మికులకు వర్తింపజేయాలని కోరారు. కొత్తబస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు.

రచ్చుమర్రి దళితులకు రక్షణ కల్పించాలి

- కెవిపిఎస్ జిల్లా నాయకులు అంజిబాబు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో దళితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎమ్‌డి.అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు డిమాండ్ చేశారు. దళితులపై జరిగిన దాడి గురించి తెలుసుకునేందుకు బుధవారం గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఏరువాక పండగ సందర్భంగా జరిగిన పరుగు పందెంలో పాల్గొనేందుకు వచ్చిన దళితులను వాల్మీకులు అడ్డుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనడానికి వీల్లేదని మాటమాటకు పెరిగి దళితులు శాంతి రాజు, ఏసేపుపై దాడి చేసినట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనపై పోలీసులు 144 సెక్షన్ విధించారని, మానవత్వం మరిచి దళితుల ఇళ్లపైకి కట్టెలు, వేట కొడవళ్లతో దాడికి ప్రయత్నించారని చెప్పారు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. ఇద్దరు దళితులపై పెట్టిన కౌంటర్ కేసులను ఎత్తేయాలని, రచ్చుమర్రి గ్రామంలో ఘర్షణలకు చోటు లేకుండా శాంతియుతంగా ఉండేటట్లు పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కెవిపిఎస్ నాయకులు మారెప్ప, సురేష్ రాజు, ఆంధ్రయ్య, విజయ్, ప్రతాప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంజిబాబు

చర్మకారుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఆనంద్ బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఈనెల 24న ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే చర్మకారుల సంఘం ప్రథమ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, మండల అధ్యక్షులు ఒంటెడుదిన్నె లోకన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్ కోరారు. బుధవారం గోనెగండ్లలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తామన్న కిట్లు దక్కించుకోవడంతో పాటు చర్మకారుల బతుకుల్లో సమూల మార్పు దిశగా ఉద్యమించి సాధించేందుకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్మకారులనంతా కూడగట్టి మరో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించేందుకు 24న ఎమ్మిగనూరుకు తరలి రావాలని కోరారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

లోకేష్‌ను కలిసిన మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు కడపలో కలిశారు. కడపలో కలిసి ఆదోని రాజకీయ పరిస్థితులను చర్చించామని మీనాక్షి నాయుడు తెలిపారు. బుధవారం కడపలో జరిగిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై పార్టీ ఇన్‌ఛార్జీలతో లోకేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. రాయలసీమ అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విస్మరించారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా, కొత్తగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మించిన దాఖలు లేవన్నారు. తమ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో వైసిపి నాయకుల గుండెల్లో గుబులు పుట్టిందని తెలిపారు. ప్రజలకు వివరించి చైతన్య పరుస్తామన్నారు. నాయకులు బుద్ధారెడ్డి, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, సుబ్బు, శేషారెడ్డి, దిబ్బనకల్ లక్ష్మణ ఉన్నారు.

లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

10 నుంచి 'భవిష్యత్‌కు గ్యారంటీ' : ఈనెల 10 నుంచి టిడిపి ఆధ్వర్యంలో 'భవిష్యత్‌కు గ్యారంటీ' కార్యక్రమం చేపడుతున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో కరప్రతాలను గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టిడిపి తరపున ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్లు, మాజీ వైస్ ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్‌పిటిసిలు, క్లస్టర్, యూనిట్ మెంబర్లు, టిడిపి పార్లమెంట్ సభ్యులు, టిడిపి తరపున వివిధ హోదాల్లో, పదవులు ఉన్న వ్యక్తులు, పట్టణ గ్రామ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొనాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో నాయకుల సందడి : పట్టణంలోని కోట వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వాల్మీకి కాశీ విశ్వనాథ్, దేవిక వివాహ వేడుకల్లో నాయకులు సందడి చేశారు. వధూవరులను మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు, గుంటప్ప, కౌతాళం ఉల్లిగయ్య, గుడిసె కృష్ణమ్మ, భూపాల్ చౌదరి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, వాల్మీకి వెంకటేష్, రాజు, లక్ష్మన్న, కాశీ, గోపాల్, ముజీబ్ అహ్మద్ అతిథులకు స్వాగతం పలికారు.

12న టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశం : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈనెల 12న పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో టిడిపి ఎమ్మిగనూరు తాలూకా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్‌టిఆర్, బాలకృష్ణ అభిమానులు, అన్ని గ్రామల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, 34 వార్డు కమిటీ సభ్యులు అందరూ హాజరయి విజయవంతం చేయాలని కోరారు. ప్రతిఒక్కరూ పసుపు చొక్కా, టిడిపి సభ్యత్వ కార్డుతో హాజరు కావాలని తెలిపారు.

'రాయితీ వేరుశనగ విత్తనాలను వినియోగించుకోండి'

పెద్దకడుబూరు : రాయితీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ మండలి ఛైర్మన్ ఆర్.పురుషోత్తంరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మేకడోణ ఆర్‌బికెలో ఎఒ ఎం.వరప్రసాద్ ఆధ్వర్యంలో రాయితీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా ఆర్.పురుషోత్తం రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.రామ్మోహన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఆర్.షేర్ ఖాన్ పటేల్, గ్రామ పెద్దలు నాగేంద్ర, మల్లేష్, రాజకుమార్, మాదవ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేశ్వరమ్మ పాల్గొన్నారు.

పొలాల సమస్యలను పెద్దవిగా చేసుకోవద్దు : ఎస్ఐ

చిప్పగిరి : పొలాల దగ్గర ఏర్పడిన చిన్న సమస్యలను పెద్దవిగా చేసుకుని గొడవలకు పాల్పడవద్దని ఎస్ఐ మల్లికార్జున రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని నేమకల్లు గ్రామంలో ప్రజలు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ మధ్యకాలంలో రైతులు పొలం సమస్యలపై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ఏ సమస్యనైనా మరింత జటిలం చేసుకోకుండా సావధానంగా పరిష్కరించుకోవాలన్నారు. పెద్దలను అడిగి పూర్వాపరాలు పరిశీలించి సమస్యను పరిష్కరించుకోవాలే తప్ప గొడవలకు దిగి పోలీసు స్టేషన్‌కు వచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలకు ఎవరైనా పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు. పోలీసులు బాష, శంకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టిడిపి టికెట్ మా గ్రూపునకే...

- మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ మేరకు తమ గ్రూపునకే ఆదోని టికెట్ వస్తుందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, మైనార్టీ నాయకులు సౌదీ రావుఫ్ తెలిపారు. బుధవారం ఆదోని పట్టణంలోని సిటీ ప్రెస్ కాంపౌండ్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో లోకేష్ యువగళం యాత్ర దిగ్విజయానికి తమ వంతు సహకారం అందించామని తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తున్నామని చెప్పారు. టిడిపి మారుతున్నారని తమపై ఆరోపణలు చేస్తున్నారని, అవి ఒట్టి పుకార్లేనని కొట్టి పారేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నుంచి తమ గ్రూపులో ఐదుగురిలో ఎవరికిచ్చినా గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. గుడిసె కృష్ణమ్మ, మధుర భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌది రావుఫ్, ఫక్రుద్దీన్ టికెట్ ఆశించే వారిలో ఉన్నామన్నారు. అవసరమైతే కమ్మ వర్గానికి చెందిన వారు కూడా తమ గ్రూపులో ఉన్నారని తెలిపారు. వారికిచ్చినా అభ్యంతరం లేదన్నారు. తమ అధినేత ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో వైసిపి నాయకులకు భయం పుట్టుకుందన్నారు. ఆదోని నియోజకవర్గంలో 85 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓటర్లు ఉన్నారన్నారు. వారందరినీ సమైక్య పరిచి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రణాళిక రచిస్తామని తెలిపారు.

విత్తనాల కొరత తీర్చండి : ఖరీఫ్ ప్రారంభం కావస్తున్న నేపథ్యంలో పత్తి విత్తనాల కొరత తీర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు మండిపడ్డారు. పత్తి విత్తనం ప్యాకెట్ రూ.850 ఉండగా బ్లాక్‌లో రూ.1500లకు విక్రయిస్తున్నారన్నారు. బిల్లు మాత్రం రూ.850లకే వేస్తూ వ్యాపారులు మోసం చేస్తున్నారని వివరించారు. గతేడాది నాసిరకం పత్తి విత్తనాలు సాగు చేసి వేలాది ఎకరాల్లో లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారని తెలిపారు. రైతులు నష్టపోయిన విషయాన్ని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి ఎలాంటి చొరవ చూపలేదన్నారు. నాసిరకం కాకుండా నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆత్మ మాజీ ఛైర్మన్ ఫక్రుద్దీన్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ రామచంద్రప్ప, నాయకులు మురళీ, షేక్షావలీ, రామకృష్ణ, మల్లికార్జున ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

బాధితులతో మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణ

బాధిత రైతుకు పరిహారమందేలా కృషి

- మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

బాధిత రైతుకు పరిహారమందేలా కృషి చేస్తామని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. బుధవారం దౌల్తాపురం గ్రామంలో వాలంటీరు వివాహ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎద్దులు మృతి చెందిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మంగళవారం దౌల్తాపురం గ్రామంలో పాముకాటుతో రెండు ఎద్దులు మృతి చెందాయని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందే సహాయం వర్తించేలా పశు వైద్య అధికారులతో మాట్లాడతామని చెప్పారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు విషయం తెలిపి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. రైతుకు ఎద్దులు ఎంత ముఖ్యమో తెలుసన్నారు. ఎద్దులు పోగొట్టుకున్న ఆ రైతుకు ఎంత బాధ ఉంటుందో అర్థం అవుతుందని తెలిపారు. అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, వైసిపి నాయకులు శ్రీధర్, రాజన్న, సతీష్, శంకర్, చంద్రయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

నాణ్యతను పాటించాలి

- ఎంపిడిఒ దశరథ రామయ్య

ప్రజాశక్తి - నందవరం

ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతను పాటించాలని ఎంపిడిఒ దశరథ రామయ్య తెలిపారు. బుధవారం ఇబ్రహీంపురం గ్రామంలో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని అభివృద్ధి పనులు చేయిస్తోందని తెలిపారు. ఆ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లేకపోతే బిల్లులు ఆపేస్తామని హెచ్చరించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పనులు పరిశీలించి, నాణ్యతగా చేయించాలని సూచించారు. పిఆర్ ఎఇ జయన్న, ఎఒ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎవరు ఎవరితో జతకట్టినా జగన్‌దే గెలుపు : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - చిప్పగిరి

వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ వారైనా ఎవరితో ఎవరు జతకట్టినా గెలిచేది మాత్రం వైసిపి అని జడ్‌పిటిసి విరుపాక్షి, ఎంపిపి భర్త, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య తెలిపారు. బుధవారం నేమకల్లు గ్రామంలో జరిగిన తలారి భూపేష్ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరయి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి సొంత బలం లేక ముందుకొచ్చిన పార్టీల వారితో జతకట్టడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు ఎవరు మంచి చేస్తారో, ఎవరు కుయుక్తులు, కుతంత్రాలతో రాజకీయాలు చేస్తున్నారో ప్రతి ఒక్కరు గమనిస్తూనే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపిటిసిలు బుడ్డ సుంకన్న, భీమలింగ, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, వాల్మీకి మండల అధ్యక్షులు లోకనాథ్, వైసిపి నాయకులు లాలూ స్వామి, పద్మనాభ రెడ్డి, మోహన్, గురుదాసు, హనుమంతు, మల్లికార్జున పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న విరుపాక్షి, మారయ్య

నిబంధనలకు లోబడి బస్సులు నడపాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - దేవనకొండ

త్వరలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలో ప్రయివేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను గ్రామాల నుంచి తీసుకొచ్చే బస్సులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని, లేకపోతే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ భూపాలుడు హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం ప్రకారం బస్సు డ్రైవర్ వయస్సు 60 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. వ్యక్తిగత డ్రైవింగ్ లైసెన్స్, ఆరోగ్య పరిస్థితి సక్రమంగా ఉన్నప్పుడే వారిని విధుల్లో పెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులను బస్సు ఆవరణలో నుంచి, గ్రామాల్లో నుంచి ఎక్కించుకొని వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. వాహనాల చట్టం ప్రకారం బస్సు కండిషన్ ఉండేలా ఎప్పటికప్పుడు మెకానిక్‌తో చెక్ చేయించాలన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

మండలంలో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించే వారిపై ప్రత్యేక దృష్టి ఉంచామని ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన పి.కోటకొండ, వెలమకూరు, కప్పట్రాళ్లలో పోలీసు పికెటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక, అక్రమ మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
A.S.6/2018

Between-
Kuruva Sreeramulu and 3 others. ...Appellants
Vs
Kuruva Kowlutlaiah and 8 others.
...Respondants

Notice to Respondants 2, 6 and 8-

Respondant No. 2- Kuruva Nagaraju
S/o K Kowlutlalah, Hindu, major, ryot, resident of Anjaneyapeta, Pattikonda

Respondant No. 6- Kuruva Venkateshamma
Dio K.Kowlutlaiah, Hindu, major, Houselady. resident of Anjaneyapeta, Pattikonda.

Respondant No 8- Kuruva Nalla Reddy
S/o Not Known, Hindu, major, ryot, resident of Anjaneyapeta, Pattikonda

Whereas the above named Appellants filed an appeal and the same is posted for your appearance on 19-06-2023

You are hereby directed to appear in person or through your Advocate on 19-06-2023 at 10.30 am, before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G. C. RANGANNA,
G. RAJESH,
Advocates for Appellants.

మహారాజశ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
అప్పీల్ సూట్. నెం.19/2022

సయ్యద్ మహమ్మద్ షా ఖాద్రీ పోతి వారసులు ఎస్. షహాబుద్ధిన్ వగైరా.
...అప్పీలెంట్స్(డి1,డి2, మరియు డి5)
-ఎదురి-
పసుపుల అంకన్న పోతివారసులు సి. మల్లేశ్వరి వగైరా.
...రెస్పాండెంట్లు (వాదులు) /డి3 మరియు D4)

5, 6 రెస్పాండెంట్లకు అప్పీలు నోటీసులు

5). శ్రీమతి యస్. రఫాత్
భర్త సయ్యద్ మహమ్మద్ షా ఖాద్రీ,
6). రహమత్ బీ భర్త రసూల్, ఇద్దరు ఇంటి నెంబర్.39-649, వద్దే గేరి, కర్నూలు.

పై నంబరు అప్పీలు అప్పీలెంట్లు (ఒకటి, రెండు, మరియు ఐదు ప్రతివాదులు) కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఓ.యస్.నెంబర్. 309/2013 తేది :14 -02-2022వ తేదీన ఇచ్చిన తీర్పు మేరకు అప్పీలు దాఖలు చేసినారు. ఇందులో 5,6 రెస్పాండెంట్లు అయినా మీకు ఆక్షేపణ ఉన్న 19-6-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 19-6-2023

బి.నాగలక్ష్మి రెడ్డి,
అప్పీలెంట్ల పరం అడ్వకేట్,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
యం. వి. ఓ. పి. నెం.90/2023

శెట్టి సులువాయి లక్ష్మి వగైరా. ...అర్జీదారులు
- ఎందురి -
సుగాలి శివనాయక్ వగైరా. ...రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసులు

సుగాలి శివ నాయక్ తండ్రి ఎస్. రామ్లా నాయక్, ఇంటి. నెంబర్.4-002, వాటర్ ట్యాంక్ వీధి, అరికేర గ్రామం, ఆలూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు యం.వి.ఓ.పి లో శెట్టి సులువాయి ఈరన్న 17-7-2022వ తేదిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినందున అతనికి నష్టపరిహారం రూ.14,00,000/-లు ఇందుపైన అర్జీ తేదీ నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ పైకోర్టులో అర్జీదాఖలు చేసినారు. ఇందులో 1వ రెస్పాండెంట్ అయిన నీకు ఆక్షేపణ ఉన్న తేదీ 30-06- 2023వ తేదీ పగలు 10:30 గంటలకు వాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని మీ తరపు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై కేసును విచారించి తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 30-06-2023

ఎ. శ్రీనివాస భట్,
అర్జీదారుల పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. నెంబర్.550/2020

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కృష్ణా నగర్ బ్రాంచ్, రిప్రసెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్ కర్నూలు.
...వాది
- ఎదురి -
పుల్లర్ మహబూబ్ బాషా మరియు ఇద్దరు.
...ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి సమన్లు

యస్. హుస్సేన్ సాహెబ్ తండ్రి యస్.కరీం సాహెబ్, రీజనల్ ట్రైనింగ్ సెంటర్ (మేల్) డి.యం.మరియు హెచ్. ఓ. ఆఫీస్, గవర్నమెంట్ హాస్పిటల్ కాంపౌండ్ కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ.4,26,556/-లు రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసినారు. సదరు దావాలో కోర్టు వారు రెండవ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారాను రిజిస్టర్ పోస్ట్ ద్వారాను మీకు సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకోనందున ఇందు మూలంగా మీకు తెలియజేయడమేమనగా మీ హాజరు నిమిత్తము పై తెలిపిన కోర్టులో 15-6- 2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు కానీ మీ తరపున వకీలు కానీ హాజరై నీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నా యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరాలు లేవని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 15-6- 2023

బి.అమరనాథ్,
అడ్వకేట్, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. నెంబర్. 1017/ 2020

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కృష్ణా నగర్ బ్రాంచ్, రిప్రసెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్ కర్నూలు.
...వాది
- ఎదురి -
నూకల రామప్రసాద్ మరియు ఇద్దరు. ...ప్రతివాదులు

మొదటి మరియు మూడవ ప్రతివాదులకు సమన్లు

1.నూకల. రామప్రసాద్ తండ్రి ఎన్.సోమన్న, టీచరు, జడ్. పి.హైస్కూల్, పర్ల గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.
2.జి.శామ్యూల్ తండ్రి జి. ఆనందం రిటైర్డ్ యస్. జి.అసిస్టెంట్,ఇంటి. నెంబర్. 43 /127, ఎన్. ఆర్. పేట కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల నుండి దావా మొత్తము రూ.1,95,237/- రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసినారు. సదరు దావాలో కోర్టు వారు మొదటి మరియు మూడవ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారాను రిజిస్టర్ పోస్ట్ ద్వారాను మీకు సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకోనందున ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా మీ హాజరు నిమిత్తము పై తెలిపిన కోర్టులో 21-6- 2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు కానీ మీ తరపున వకీలు కానీ హాజరై నీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నా యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరాలు లేవని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 21-6- 2023

బి.అమరనాథ్,
అడ్వకేట్, కర్నూలు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

'అడ్వాన్స్' దోపిడీ

- సీటు కోసం నాన్ రీఫండబుల్ వసూలు
- సామాన్యులను దోచేస్తున్న కార్పొరేట్ కళాశాలలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కార్పొరేట్ కళాశాలలు సామాన్యులను వివిధ రూపాల్లో దోచేస్తున్నాయి. సీటు రిజర్వ్ చేసుకోవడానికి అంటూ అడ్వాన్స్ పేరుతో నాన్ రీఫండబుల్ సొమ్మును వసూలు చేస్తున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి...

నిన్న మొన్నటి వరకూ ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడిన కార్పొరేట్ కళాశాలలు వసూలు కోసం మరో మార్గాన్ని ఎంచుకున్నాయి. సీటు బుక్ చేసుకోవడం కోసం విద్యార్థుల నుంచి డబ్బును వసూలు చేస్తున్నాయి. పదో తరగతి పూర్తయిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ దోపిడీ సాగుతోంది. కార్పొరేట్ కళాశాలలు తమ కళాశాలలో అడ్మిషన్ చేయించేందుకు ప్రతి ఊరిలోనూ కొంత మందిని నియమించుకుంటారు. వారు విద్యార్థులను చేర్పించిన సంఖ్యను బట్టి కమిషన్ కూడా ఇస్తారు. పదో తరగతి పూర్తయిన కళాశాలలో చేరేందుకు ఎదురుచూస్తున్న విద్యార్థులను ఎరగా చేసుకుని కళాశాలలో సీటు కోసం బేరం కుదుర్చుకుంటారు. అన్నిటికంటే ముందుగా కళాశాలలో సీటు రిజర్వ్ చేయడానికి అడ్వాన్స్ మొత్తాన్ని కట్టాలని చెబుతారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ5,500 అడ్వాన్స్‌గా వసూలు చేస్తారు. కార్పొరేట్ కళాశాలలో చదివించాలనే ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆ మొత్తాన్ని కట్టి సీటును రిజర్వ్ చేసుకుంటారు. అంతలో మంచి ప్రభుత్వ కళాశాలలోనో, రెసిడెన్షియల్ కళాశాలలోనో, తక్కువ బడ్జెట్‌లోనో ఉన్న కళాశాలలో సీటు దొరికితే విద్యార్థులు వాటిలో చేరిపోతారు. తాము కట్టిన అడ్వాన్స్ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని సదరు కళాశాలను గానీ, డబ్బు కట్టించిన వారిని గానీ అడిగితే అది నాన్ రీఫండబుల్ మొత్తం అంటూ స్పష్టం చేస్తున్నారు. దాంతో వారు కార్పొరేట్ కళాశాలలో సీటు కోసం కట్టిన అడ్వాన్స్ మొత్తాన్ని నష్టపోతున్నారు.

మెటీరియల్ పేరుతోనూ దోపిడీ..

కార్పొరేట్ కళాశాలలు మెటీరియల్ పేరుతోనూ విద్యార్థులను నిట్టనిలువునా దోచేస్తున్నాయి. మెటీరియల్ రూ.12వేల నుంచి రూ.14వేల వరకూ కార్పొరేట్ కాలేజీలు వసూలు చేస్తున్నాయి. నీట్, ఐఐటిల పేరుతో ఈ మెటీరియల్‌ను అంటగడుతున్నారు. ప్రతి విద్యార్థి మెటీరియల్ తీసుకోవాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలు వివిధ పేర్లతో దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దోపిడీని అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు జరగాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణులు ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే అత్యధికంగా గర్భిణులు ప్రసవాలు జరిగితే సంబంధిత లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధి పొందడమే కాకుండా ఆసుపత్రులకు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఎక్సరే యంత్రాలు పనిచేసేలా రాష్ట్ర స్థాయి దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. వైద్యాధికారులందరూ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేస్తూ పని వేళల్లో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు గర్భిణులకు ఐరన్ పోలిక్ టాబ్లెట్లు ఇవ్వడంతో పాటు విటమిన్-ఎ ద్రావకాన్ని క్రమం తప్పకుండా వేయించాలన్నారు. జ్వరంతో పాటు చర్మ సంబంధిత వ్యాధులు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల సర్వేను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భవతులు, బాలింతలకు హైపర్ టెన్షన్, షుగర్ జబ్బులను తప్పనిసరిగా స్క్రీన్ టెస్టు చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో వున్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పెంచిన భూముల

రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించాలి

- పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ఎ. ధనుంజయ మీటింగ్ హాల్‌లో పట్టణ పౌర సంక్షేమ సంఘం పట్టణ సమావేశం కార్యదర్శి ఎ.సురేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విలువ పెరిగితే ఇంటి పన్నులు పెరుగుతాయని అన్నారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పెరిగిన భూముల రిజిస్ట్రేషన్ విలువను రద్దు చేయాలని కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై భారాలను వేయడమే పనిగా పెట్టుకుందని అన్నారు. ఇసుక ధరను పెంచిందని, చెత్త పన్నును తీసుకువచ్చిందని, ఇంటి పన్ను, కొళాయి పన్నులు పెంచిందని, చలానాల పేరుతో వాహనాదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచుతుందని, మళ్లీ ఇప్పుడు భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరగొడుతుందని, ఇలాంటి ప్రభుత్వం గతంలో ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేదని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను దూరం చేస్తుందని చెప్పారు. ఒక గజానికి గతంలో రిజిస్ట్రేషన్ చార్జీలు 1500 రూపాయలు ఉంటే ఇప్పుడు 3500 కు పెంచిందని, మరి కొన్నిచోట్ల 4,500కు పెంచిందని, జిల్లాలో ప్రజలపై అదనంగా 50 కోట్లు భారం వేసిందని తెలిపారు. ఇంత భారంగా ఉన్నప్పుడు ప్రజలు ఏరకంగా ఇంటి స్థలాన్ని కొనగలుగుతారని ప్రశ్నించారు. నవరత్నాల అమలు కోసం ప్రజలపై భారాలు వేసి ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గమన్నారు. సంక్షేమ పథకాల కోసం నిధులు కావాలంటే ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలని, కార్పొరేట్ కంపెనీలపై అధిక పన్నులు వసూలు చేయాలని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తీసుకున్న ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు సుబ్బయ్య, రామకృష్ణుడు, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఎ.రణధీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వాములు, రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, నాయకులు అంబయ్య, గణపతి, మోహన్, రైట్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి

కొండలరావును అరెస్టు చేయాలి

- సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా తహాశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రాయవరం గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మను అతి కిరాతకంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన వైసిపి నాయకుడు కొండలరావును అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నంద్యాల అర్బన్ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలపై అనవసరంగా రాజకీయరంగు పులిమి వేధించడం ఈ మధ్యకాలంలో అధికమైందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ కుటుంబం గత ఎలక్షన్లలో వైసిపికి మద్దతు ఇవ్వలేదని దురుద్దేశంతో వైసిపి నాయకుడు సవలం కొండలరావు ట్రాక్టర్‌తో తొక్కించి అత్యంత దారుణంగా హత్య చేయడం దుర్మార్గమన్నారు. కొండలరావును వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. హనుమాయమ్మ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు నాగరాణి, లలితమ్మ, నిర్మలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** కొండలరావును అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా నాయకులు వై.ఎల్లయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి షేబారాణి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు ఎన్‌కె.నాగలక్ష్మి, ఎస్.గుల్జార్ బి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జూనియర్ అసిస్టెంట్ అశోక్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజబాబు, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, రమాదేవి, నారాయణమ్మ ,రాజేశ్వరి, సుబ్బలక్ష్మి, రామ తులసి, అరుణ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మను అతి కిరాతకంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన వైసిపి నాయకుడు కొండలరావును అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు హరిత, నాగమణి, రాజమ్మలు డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపల్లిలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహాశీల్దార్ పెద్దన్న కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు మరియమ్మ, సునీత, పద్మావతి, లక్ష్మీదేవి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** కొండలరావుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల, లక్ష్మీదేవి, పరిమళ డిమాండ్ చేశారు. స్థానిక తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీలు స్వప్న, శ్రావ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** హనుమాయమ్మను చంపిన కొండలరావును కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్ స్వాములు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అబ్రహం డిమాండ్ చేశారు. పాములపాడులోని బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. రజక సంఘం మండల నాయకులు రామకృష్ణ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆగస్ట్, ఎర్రన్న, ఏసు తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** కొండలరావుని కఠినంగా శిక్షించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గడివేముల తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ మాధవకి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

నంద్యాల రూరల్ : డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు

బేతంచెర్ల : తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు

సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి

లక్ష్యం పూర్తి చేయాలి : ఎపిడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టేలా సిబ్బంది కృషి చేయాలని ఆత్మకూరు క్లస్టర్ ఎపిడి అన్వరాబేగం తెలిపారు. కొత్తపల్లి మండలానికి 250 ఎకరాలు లక్ష్యంగా ఇచ్చామని, ఈవారం చివరిలోపు పూర్తి చేయాలని చెప్పారు. బుధవారం స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం నందు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాధారణ పంటల సాగు నుంచి హార్టికల్చర్ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పండ్ల తోటల పెంపకంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మారుతాయని చెప్పారు. అలాగే గోకులం షెడ్లు పూర్తిగా బిల్లులు అయ్యేలా పరిశీలన చేసి నివేదికలు పంపాలన్నారు. జాబు కార్డు ఉన్న కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలని, పని చేసుకునేందుకు ఏ పనులు అందుబాటులో ఉన్నాయో ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో రేష్మ, ఈసీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

11న ప్రభుత్వ అతిథి గృహం ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో రూ. 3 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ అతిథి గృహాన్ని ఈ నెల 11న ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిచే ప్రారంభించనున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ప్రభుత్వ అతిథి గృహం పనులను బుధవారం ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ ఏఈ జనార్దన్, ఆర్అండ్‌బి ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు టిఇ.దినేష్ గౌడ్, సుంకన్న, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అతిథి గృహం పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

బేగరుల సమస్యలు జగనన్నకు చెప్పండి

- పంచాయతీ కార్యదర్శికి కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - ఆత్మకూర్

తరతరాలుగా స్మశానాల్లో గుంతలు తీస్తూ బేగరీ వృత్తి చేస్తున్న బేగరుల సమస్యలను జగనన్నకు చెప్పండి సార్ అంటూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాతకోట భాస్కర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు బేగరులు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగరులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. 45 సంవత్సరాలు దాటిన బేగరి వృత్తిదారులకు రూ. 5 వేలు నెలకు పెన్షన్ ఇవ్వాలని, ఉమ్మడి బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్మశానాల్లో ఇద్దరిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటికాపరి బేగరీల సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, శేఖరు, జాషువా, విజయుడు, రమేష్, చిన్న చెంచయ్య, శీను, సంజీవ, దర్గయ్య, నడిపెన్న, శివన్న తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** బేగరులను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 45 సంవత్సరాలు దాటిన వారికి రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.రంగమ్మ డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రామయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి కి వినతిపత్రం అందిస్తున్న కెవిపిఎస్ నాయకులు

జెసిబితో ట్రాక్టర్లలో వేస్తున్న మట్టి

టిడిపి నేత మట్టి దందా

- అధికారుల అండదండలతో అక్రమ రవాణా

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చందలూరు చెరువులో టిడిపి నాయకుడు మట్టి దందా సాగిస్తున్నాడు. రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు అండదండలతో చెరువులోని గ్రావెల్‌ను దాదాపు 20 ట్రాక్టర్లతో అక్రమంగా ఇతర మండలాలకు, గ్రామాలకు ట్రాక్టర్ టిప్పు 1500 రూపాయల ప్రకారం తరలించి లక్షలాది రూపాయలు అక్రమార్జన చేస్తున్నాడు. వాల్టా చట్ట ప్రకారం ఎక్కడైనా మట్టి తవ్వకాలు అధికారుల అనుమతితో చేపట్టాలి. మూడు అడుగులు మాత్రమే తోవాల్సి ఉంది. కానీ సంబంధిత టిడిపి నాయకుడు మాత్రం దాదాపు 8 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వి అమ్ముకుంటూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడు. రెవిన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు అండదండలతోనే మట్టి దందా చేపట్టిన నాయకునిపై చర్యలు తీసుకొని అక్రమట్టి రవాణా అరికట్టాలని, టిడిపి నాయకుని వద్ద ముడుపులు తీసుకొని మట్టి దందాకు అనుమతి ఇచ్చిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

15న బహిరంగ వేలం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని సంగమేశ్వరం వద్ద ఉన్న పర్యాటకశాఖ రెస్టారెంట్‌కు ఈనెల 15న నంద్యాల కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులో జిల్లా పర్యాటక శాఖ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మేరీ బుధవారం తెలిపారు. రెస్టారెంట్‌ను పర్యాటకులకు కావాల్సిన విధంగా అభివృద్ధి పరిచి, అన్ని వసతులు సమకూర్చుకోవచ్చని చెప్పారు. వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు రూ.2 వేలు చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

ఆదర్శలో ప్రవేశానికి 11న పరీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలోని 20 ఆదర్శ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరం అరవ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకు ఈ నెల 11వ తేది ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

కర్నాటక రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బండి ఆత్మకూరుకు చేరుకున్న మునీర్ (40), ముద్దత్ షేర్ (12) మృతదేహాలకు ఆయన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, ఇస్మాయిల్, నాయకులు ఉన్నారు.

మృతదేహాలకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మృతదేహాలకు సిపిఎం నాయకులు నివాళి

మునీర్ (40) ముద్దత్ షేర్ (12) మృతదేహాలకు సిపిఎం నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, డేవిడ్, రాజులు నివాళ్లులర్పించారు. వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

యోగాతో మానసిక ఒత్తిడి దూరం : సిఐ

ప్రజాశక్తి-డోన్

ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి దూరమవుతుందని డోన్ పట్టణ సిఐ శేషయ్య అన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని శ్రీ సుధా స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గీత యోగాసన సంఘం 40వ వార్షికోత్సవం సందర్భంగా సిఐ చేతుల మీదుగా కరపత్రాలను, వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉచితంగా యోగ శిక్షణ ఇస్తున్న గీత యోగాసన సంఘం గురూజీ పుల్లయ్యను అభినందించారు. భవిష్యత్తులో గీతా యోగాసన సంఘం చేసే సేవా కార్యక్రమాలన్నింటికీ పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. గీత యోగాసన సంఘం గురూజీ పుల్లయ్య మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి వారం రోజులు పాటు ఉచిత యోగ శిక్షణ తరగతులు హైదరాబాద్ నివాసి రమేష్ గురూజీ ద్వారా నిర్వహిస్తారని తెలిపారు. 18వ తేదీ సాయంత్రం మధు ఫంక్షన్ హాల్‌లో యోగ ఆవశ్యకత గురించి గురజాడ ప్రసంగం, సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసుధ స్కూల్ యాజమాన్యం ఎస్.సుదర్శన్, ఎస్ వేణుగోపాల్, రాజా సుధాకర్ గుప్తా, గీతా యోగాసన సంఘం సెక్రటరీ శేషఫణి, సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి, సముద్రాల బాబు, సంగాల సాయిబాబా, మాకం బాలు, గంగిరెడ్డి, టెంకాయల రఘు, మల్లయ్య, శ్రీరాములు, గోవిందు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐ శేషయ్య

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దృశ్యం

రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఒడిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి స్థానిక కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు కొవ్వొత్తులతో బుధవారం నివాళులర్పించారు. రైలు ప్రమాదంలో మరణించిన వారి కోసం కళాశాలలో మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించారు. వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న వారు వెంటనే కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రయాణాలు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు. వాహనాలను జాగ్రత్తగా నడపాలనానరు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులకు, వారికి సహాయ సహకారాలు అందించిన దేశ్ పాండే ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రశాంతంగా సైన్స్ పరీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలల్లో భాగంగా బుధవారం సైన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఇఒ ఎం.అనురాధ తెలిపారు. జిల్లాలో 47 పరీక్షా కేంద్రాలలో 6185 విద్యార్థులకు గాను 5133 మంది హాజరయ్యారని, 1052 మంది గైర్హాజరైనట్లు చెప్పారు.

బడ్జెట్ సవరణ చేయాలి : వ్యకాసం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ఉపాధి హామీ చట్టానికి నిధులు భారీగా కోత పెట్టడం అన్యాయమని, వెంటనే బడ్జెట్ సవరణ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం గోస్పాడు మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వల్ల గ్రామీణ పేదల పొట్ట కొట్టడమే అన్నారు. కూలీలు పనిచేసే చోట టెంటు, మంచి నీరు, , మజ్జిగ, ఒఆర్ఎస్, మెడికల్, కొత్త పని ముట్లు, సమ్మర్ అలవెన్స్, ఇతర ఇన్సూరెన్స్ సౌకర్యం ఎత్తివేయడం దుర్మార్గమన్నారు. కూలీలకు ఫొటో యాప్ రద్దు చేయాలని, పని చేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సవరణ చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరోసారి కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో వ్యకాసం మండల కార్యదర్శి చెన్నయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్కు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సీడ్ విలేజ్ పోగ్రామ్ ద్వారా

రైతులకు మేలు రకం సబ్సిడీ విత్తనాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విత్తన గ్రామీణ పథకం కింద రైతన్నలకు మేలు రకమైన విత్తనాలను సబ్సిడీ కింద పంపిణీకి వ్యవసాయ శాఖ సన్నద్ధమౌతున్నది. ఈ ఫౌండేషన్ సీడ్స్ విత్తనాలు రైతులకు ఇచ్చి వారు పండించిన పంటలను సీడ్ సర్టిఫికేషన్ చేయించి, నేరుగా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే జిల్లాలోని తంగడంచ ఫారం ద్వారా కంది ఐసిపిఎల్ 87119 రకం విత్తనాలను 75 శాతం సబ్సిడీపై రూ.4,890 నిర్ణయించారు. ఐసీపీఎల్ 87119 రకం కందిని నందికొట్కూరు, ఆత్మకూరు, డోన్, సబ్ డివిజన్లలోని మండలాలకు కేటాయించారు. అనంతపురం జిల్లా కన్నెకల్ సీడ్ ఫారం నుండి ఉత్పత్తి అయిన ఎన్‌డిఎల్ఆర్-7 రకం వరి విత్తనాలు 135 క్వింటాళ్ల 50 శాతం సబ్సిడీతో రూ.1,750లకు ఇస్తున్నారు. ఈ రకం విత్తనాలను మహానంది, బండి ఆత్మకూరు, నంద్యాల మండలాలకు కేటాయించారు. అలాగే వరి ఎన్‌డిఎల్ఆర్-7 రకం విత్తనాలను నంద్యాల ఎఫ్‌టిసి ద్వారా 165 క్వింటాళ్ల ఆళ్లగడ్డ, నందికొట్కూరు సబ్ డివిజన్లకు కేటాయించారు. దీనిని పూర్తి స్థాయిలో అర్హులైన రైతులకు అందజేసి తదుపరి జాబితాను ధ్రువీకరించి రాబోయో కాలంలో రైతులు పండించిన ఈ రకం పంటలను శాస్త్రవేత్తలతో సీడ్ సర్టిఫికేషన్ చేయించి విత్తన లోటు ఏర్పడకుండా రైతాంగమే విత్తనాలను అభివృద్ధి చేసుకునేలా వ్యవసాయ శాఖ చర్యలకు సిద్ధమైంది. రైతులు తయారు చేసిన మేలు రకమైన విత్తనాలను ఇతర రైతులకు అందజేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

సిద్దేశ్వరం అలుగుతోనే సీమ సస్యశ్యామలం : సిపిఐ

ప్రజాశక్తి - కొత్తపల్లి

కేంద్ర ప్రభుత్వం సిద్దేశ్వరం వద్ద నిర్మిస్తున్న తీగల వంతెన వల్ల ఎలాంటి ఉపయోగం లేదని బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ పడుతుందని, సిద్దేశ్వరం అలుగుతోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందనిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని సిద్దేశ్వరం ప్రాంతాన్ని సిపిఐ జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన ఈ ప్రాంత రైతాంగానికి పాలకులు సాగునీరందించకపోవడం సిగ్గుచేటైన విషయమన్నారు. చుట్టూ నీళ్లు ఉన్నా ఉపయోగించు కోవడానికి అవకాశం లేని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే కృష్ణానది నికరజలాలలో రాయలసీమ ప్రాంతానికి నీటి వాటా కేటాయించాలన్నారు. నందికొట్కూరు నియోజక వర్గంలో రైతులు సాగు నీరు కోసం ఆందోళనలు, దీక్షలు చేస్తున్నా పాలకులు స్పందించకపోవడం దారుణమన్నారు. నందికొట్కూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా నాయకులు రఘురాంమూర్తి, శ్రీనివాసులు రమేష్ బాబు, పాములపాడు, కొత్తపల్లి మండల కార్యదర్శి ప్రతాప్, వెంకట శివుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరం వద్ద సిపిఐ బృందం

మొక్కల అమ్మకానికి లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి -ప్యాపిలి

నర్సరీ యజమానులు లైసెన్స్ లేకుండా రైతులకు మొక్కలు అమ్మరాదని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ భరత్ కుమార్, స్థానిక జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డిలు తెలిపారు. బుధవారం స్థానిక క్రిందిగేరి రైతు భరోసా కేంద్రంలో నర్సరీ యజమానులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు రైతులకు అందించాలని ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్ట్యా నర్సరీలను ఏర్పాటు చేసిందని, ఉద్యాన శాఖ ద్వారా అమలు పరిచే షట్ నెట్ హౌస్లను పాత హౌస్లను సబ్సిడీ ద్వారా చేపట్టాలని, నర్సరీ ప్రాముఖ్యతను పొంది మొక్కల ఉత్పత్తి చేయాలని, నారును ఆర్‌బికెల ద్వారా అనుసంధానం చేసి నాణ్యమైన మొక్కలను రైతులకు అందుబాటులో తేవాలని అధికారులను సూచించారు. షెడ్ నెట్లలో డబుల్ డోర్ సిస్టంను, ఇన్సెర్ట్ ప్రూఫ్ నెట్‌ను తప్పకుండా వినియోగించాలన్నారు. సూక్ష్మ పోషకాలు, వాటి లక్షణాలు, ప్రతి నర్సరీ యజమాని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ట్రెజరీలో వేయి రూపాయలు చలానా చెల్లించి రసీదు పొందాలన్నారు. కార్యక్రమంలో రీసెర్చ్ స్టేషన్ సీనియర్ శాస్త్ర వేత్త సుబ్రహ్మణ్యం, హార్టీకల్చర్ నాగరాజు, హెచ్‌ఒ కళ్యాణి, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నర్సరీ లైసెన్స్‌ను అందజేస్తున్న నాయకులు, అధికారులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడు మంది లబ్ధిదారులకు మంజూరయిన రూ. 5 లక్షల 57 వేలు చెక్కులను ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి బుధవారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆరోగ్య భరోసాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో 3 వేల రోగాలకు ఉచితంగా వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద రాని రోగాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసాయాన్ని అందిస్తూ ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, రాష్ట్ర ఆప్కో డైరెక్టర్ సబ్బారాయుడు, వైస్ చైర్మన్ పాంషావలి, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

టిడిపి నాయకుడు మృతి

- నివాళులర్పించిన బిసి రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గోదుల పక్కిరా రెడ్డి (74) బుధవారం మృతి చెందారు. గోధుల పక్కిరా రెడ్డి రెండు రోజుల క్రితం బైక్‌పై వెళ్తుండగా కిందపడి బలమైన గాయం కావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి. రాజా రెడ్డి ఇల్లూరు కొత్తపేట గ్రామానికి వెళ్లి గోధుల పక్కిరా రెడ్డి భౌతికాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జమైతుల్ ఉలేమా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - నంద్యాల : జమైతుల్ ఉలేమా సేవలు, మౌలానా ఖలీల్ అహ్మద్ సంఘమి సేవలు అభినందనీయమని జమాఅతె ఇస్లామీ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ప్రశంసించారు. జమైతుల్ ఉలేమా యే హింద్ నంద్యాల తరుపున బుధవారం ఇద్దరు పేద వనితలకు పెండ్లి కానుకగా రెండు బీరువాలు, దివ్య ఖురాన్ గ్రంథాలను అబ్దుల్ సమద్, రైల్వే ఎస్సై జనాబ్ బషీర్ చేతుల మీదుగా అందజేశారు. సమావేశంలో మౌలానా రహంతుల్లా, హాఫిజ్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, దుస్తులు మంజూరు

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం మండలానికి విద్యా కానుకలో భాగంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ మంజూరైనట్లు ఇన్చార్జి ఎంఈఓ కోటయ్య బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 56 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 5131 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు 45,451, వర్క్ పుస్తకాలు 13,149 మంజూరయ్యా యన్నారు. అలాగే 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు 433 బొమ్మల డిక్షనరీలు, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 590 తెలుగు, ఇంగ్లీష్ డిక్షనరీలు మంజూరు అయ్యాయని తెలిపారు. **పాణ్యం :** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం అయిన మొదటిరోజున జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులకు అందజేస్తామని మండల విద్యాధికారి కోటయ్య నాయక్ తెలిపారు. మండలంలో 46 పాఠశాలలకు గాను ఇప్పటికే 42 పాఠశాలలకు పుస్తకాలు చేరవేశామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌సిలు రాజశేఖర్, శ్రీహరి, నాగరాజు, కార్యాలయ సిబ్బంది సుభాన్, నాగరాజు పాల్గొన్నారు.

పక్కా గృహాలు నిర్మించుకోవాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న పక్కా గృహాలను లబ్ధిదారులు నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని ఆర్డిఓ దాసు అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్దదారులు గృహాలను పూర్తిచేసుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా మాట్లాడుతూ పట్టణంలో దాదాపు నాలుగు వేల మంది లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మించుకుంటున్నారని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పూర్తి అయిన వాటికి బిల్లులు వేస్తారన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు. మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు. కౌన్సిలర్లు పాణ్యం పార్వతి. బోయ పార్వతి. హౌసింగ్ అధికారులు, గ్రామ సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

కౌలు కార్డులు ఇవ్వాలి

- కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - మిడుతూరు

సిఆర్‌పి చట్టాన్ని సవరించి భూ యజమానులకు సంబంధం లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు మంజూరు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వీపనగండ్ల గ్రామంలోఈ నెల 12న మంగళగిరి సిసిఎల్ఎ ఆఫీసు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం రైతులతో.నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభల ద్వారానే కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, పంటల బీమా నష్టపరిహారాలు ఇవ్వాలని, కేరళ తరహాలో మద్దతు ధర, రుణ విముక్తి చట్టం చేయాలని, దేవాలయ భూమి కౌలు రైతులకు కూడా కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు ఏసేపు, చెన్నయ్య, దేవరాజు, శేషాద్రి, నాగేశ్వరరావు, సంతోషమ్మ, మల్లేశ్వరి, ఓబులేసు, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూమా వర్ధంతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

దివంగత ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు భూమా వీరశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఘాట్ వద్ద బిజెపి తాలూకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమా వీరశేఖర్ రెడ్డి, భూమా భాస్కర్ రెడ్డిలు ఫ్యాక్షనిజం నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేసిన మహా నాయకులని తెలిపారు.

'స్టింగ్ ఎనర్జీ' డ్రింక్‌ను బ్యాన్ చేయాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే స్టింగ్ ఎనర్జీ కూల్ డ్రింక్‌ను ప్రభుత్వం బ్యాన్ చేయాలని ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివకిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం ప్యాపిలి తహసీల్దార్ చంద్రశేఖర వర్మకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, లక్ష్మీనారాయణ, వంశీ, పవన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పసుపల గ్రామపంచాయతీ పరిధిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కర్నూలు, నంద్యాల జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ నీరుకట్టు సుబ్బలక్ష్మయ్య ఆధ్వర్యంలో పసుపుల, చిన్న రాజుపాలెం గ్రామాలలో శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. పసుపులలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, సర్పంచి మోహన్ బాబు వైద్య శిబిరాన్ని ప్రారంబించారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. ముందులు అందజేశారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ తరపున శాంతిరం హాస్పిటల్ వారు ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం పేదవారికి మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డోన్ నియోజకవర్గ చైర్మన్ పసుపుల దస్తగిరి, డోన్ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ వెంకట రాముడు, కుళాయి స్వామి, నాగలింగ రాజేశ్వరప్ప, కండక్టర్ పాండు, చిన్న రాజుపాలెం మౌలాలి, హనుమాన్ యాదవ్, హరి, మంగలి గోపాల్, పాపన్న పాల్గొన్నారు.

రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా ఎంపిపి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడి పుట్టినరోజు వేడుకలు బుధవారం అభిమానులు, సన్నిహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలోని ఆయన స్వగృహంలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ కమిటీ సభ్యులు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తోడేండ్లపల్లె సర్పంచి గోవిందయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు రంగయ్య, నాగేంద్ర, ఐడియా బాబు, పీరయ్య, అంకాల్‌రెడ్డి, గిరి, కృష్ణయ్య, కళ్యాణ కమిటీ సభ్యులు నరసింహ శాస్త్రి, జయదేవ రెడ్డి, నాగభూషణం, జ్వాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎంపిపి

మున్సిపల్ మేనేజర్‌గా మంజునాథ్ గౌడ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మున్సిపల్ మేనేజర్‌గా మంజునాథ్ గౌడ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎమ్మిగనూరు మండల ఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న మంజునాథ్ గౌడ్ రిలీవ్ అయ్యి నందికొట్కూరు మున్సిపల్ మేనేజర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

దేవాలయ భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో దేవాలయ భూముల కౌలు వేలం పాటలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వేణునాథ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని రామ, ఈశ్వర, ఆంజనేయ, ఈశ్వరమ్మ దేవాలయాలకు సంబంధించి 20 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. ఈ భూముల సంబంధించి గత ఏడాది రూ.2.55 లక్షలు రాగా ఈ ఏడాది రూ.2.98 లక్షలు వచ్చిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఆదాయం రూ.43 వేలు ఆధికంగా వచ్చిందన్నారు. ఈ వేలం పాటలో పర్యవేక్షణ అధికారి సాయి, జై చంద్రారెడ్డి, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO.110/2020

దూదేకుల బాబు ... వాది

-ఎదురు-

1) గొల్ల కృష్ణ గంగయ్య
2) గొల్ల వెంకట రమణమ్మ ... ప్రతివాదులు

1,2 వ ప్రతివాదులకు దావా సమన్లు

పై దావా లోని వాది నుండి 1 మరియు రెండవ ప్రతివాదులు అయిన మీరు 28.06.2016 వ తేదీన రూ.1,50,000/- అప్పుగా తీసుకొని క్రింది షెడ్యూల్ ఆస్తిని చూపుడు అయికం దస్తావేజు గా వ్రాయించి ఉన్నారు. పై బాకీ బాపతుకు ఎలాంటి మొత్తము చెల్లించలేదు. కావున వాది దావా మొత్తము రూ.3,01,000/- రాబట్టుకొనుటకై పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల 30.06.2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గాని మీ న్యాయవాది ద్వారా కానీ హాజరయి మీ ఆక్షేపణలును తెలుపుకొనుటవలయును. లేని యెడల సదరు దావా మీ పరోక్షంన విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE

Landed property situated in Kurnool District, Nandyal Registration, Owk Sub–Registration District within the village limits of Ramapuram Village, Owk Mandal bearing with the following particulars:-

Sy.No: 196

House No: 3-162 Grama Netham

BOUNDARIES:-

East : House of Golla Ganganna
West : Rastha
North : Rastha
South : House of Dudekula Dastagiri

MEASUREMENTS:

East-West : 21' feet (or) 6.38 Meters
North-South : 30' feet (or) 3.12 Meters

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: **30.06.2023.** ఇట్లు

బి. అబ్దుల్ ఖైర్
వాదిపదం అడ్వకేట్,
బనగానపల్లె.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO.73/2022

ఆన్న నాగలక్ష్మి ....వాది

-ఎదురు-

1) పొతుల దాసరి శేషగిరి మరియు వగైరాలు

అడ్రస్సు : ....ప్రతివాదులు

1వ ప్రతివాది పొతుల దాసరి శేషగిరి,
S/o. లేట్ పోతుల దాసరి వెంకట సుబ్బయ్య,
3 వ ప్రతివాది పి. నాగమణి,
W/o. పి. వెంకట సుబ్బయ్య

1,3 వ ప్రతివాదులకు దావా సమన్లు

పై దావా లోని వాది 1 మరియు 3 వ ప్రతివాదులు అయిన మీపై మరియు ఇతరులపై క్రింది షెడ్యూల్ ధకాల ఆస్తిలో 1/6th బాగము రాబట్టుకొనుటకై పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **28.06.2023 ఉదయం 10:30 గంటలకు** మీరు స్వయముగా గాని మీ న్యాయవాది ద్వారా కాని హాజరయి మీ ఆక్షేపణలును తెలుపుకొనుటవలయును. లేని యెడల సదరు దావా మీ పరోక్షంన విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE

Landed and House properties situated in Nandyal District, Nandyal Registration District, Owk Sub- Registration District with-in the village limits of Owk Village, and Mandal with the following particulars.

Item No.I

Survey No : 1257/2 Extent: Ac.0.76 cents
Boundaries : Full

Item No.II

Survey No: 1641 Extent: Ac.0.2000 cents
Boundaries :
East: Rasina West: Rasina
North: Rasina South: Rasina

Item No.III

Door No:8/45/2 Extent: 18.18 Sq. Yards
Boundaries :
East : House of Pothula Venkateswalru
West : House of Pothula Venkateswalru
North: House of Pothula Venkata Subbaiah and 4th Item Plait Schedule
South: House of Pothula Venkateswalru
Measurements:
East to West : 8.8 Feet
North to South : 18 ½ feet

Item No. IV

Door No: 8/49 Extent: 20.85 Sq. Yards
Boundaries :
East : House of Dasari Venkata Ramudu
West : House of Kattela Obulesu
North : House of Venkata Ramudu
South : Rastha
Measurements:
East to west : 13.9 feet
North to South : 13.5 feet

Item No. V

Door No: 8/50 Extent: 55.55 Sq. Yards
Boundaries:
East: Boya Bala Maddilety House
West: H.No.8-48 **North:** Sandhu Rastha
South: R&B Road

Item No. VI

Open site
Survey No: 839/A1A3
Extent: 17.94 Sq. Yards

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: **28.06.2023.**

టి. శ్రీనివాసులు
వాదిపరం అడ్వకట్,
బనగానపల్లె.

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి-డోన్ : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని, మహిళా క్రీడాకారులకు న్యాయం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రంగనాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా మహిళా కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల నుంచి మహిళా రెజ్లర్లు పోరాటాలు చేస్తున్నా పట్టించుకోని ఢిల్లీ పోలీసులు వారిపైనే కేసు నమోదు చెయ్యడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పవన్, రాజశేఖర్, రంగమ్మ, భాగ్యమ్మ, సువర్ణ, అనంతమ్మ, లక్ష్మీదేవి, ప్రగతి శీల మహిళ సంఘం నాయకురాలు మల్లిక, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి ప్రతిష్ట వార్షికోత్సవం

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని పెద్ద భోదనం గ్రామంలో స్టెఫెన్ సిఎస్ఐ చర్చి 30వ ప్రతిష్ట వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయంలోని విశిష్టతను, మందిరం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అనంతరం పాస్టర్ విమలమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు దోని దానం, ధోని శాంతయ్య, ఏసేబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : అనుమతి లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాఠశాలను సీజ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జునలు డిమాండ్ చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న ఎంఇఒను సస్పెండ్ చేయాలని కోరుతూ బుధవారం డిఇఒకు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో అక్షర శ్రీ స్కూల్‌తో పర్మిషన్ తీసుకొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు నారాయణ విద్యాసంస్థలని దొంగ మాటలు చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. డిఇఒ స్పందించి అక్షరశ్రీ పాఠశాలతో చలామణి అవుతున్న నారాయణ విద్యాసంస్థను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు, డ్రెయినేజీలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలోని 17వ వార్డు విశ్వనగర్‌లో రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, డ్రెయినేజీలను ఆ వార్డు కౌన్సిలర్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని పరిష్కరించడం ఒక మంచి కార్యక్రమం అన్నారు. అలాగే గతంలో ఈ వార్డులో 35 లక్షలతో పైపులైన్ పనులు, రోడ్లు, 33కెవి విద్యుత్ లైన్ సమస్యను పరిష్కరించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, వార్డు ఇంచార్జి సుబ్బరాయుడు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - గడివేముల : ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయాల సంస్థ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్ తెలిపారు. గడివేముల శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం కలుగుతుందని అన్నారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులందరికీ ముగింపు రోజున బహుమతులను అందిస్తామని తెలిపారు.

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్ : వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవడం ద్వారానే రాష్ట్రంలోని ప్రజలందరి భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. టిడిపి వలనే రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గ ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్న నమ్మకాన్ని నేడు ప్రజలలో కలిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, సత్యం, శ్రీధర్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.